క్లుప్తంగా

విద్యార్థికి అభినందన



వంశీకృష్ణను సన్మానిస్తున్న గ్రామస్తులు

కొందుర్గు: నాగర్‌కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన జిల్లేడ్ చౌదరిగూడ మండలం చేగిరెడ్డిఘనాపూర్‌కు చెందిన వెన్నచెట్టి వంశీకృష్ణను బుధవారం గ్రామస్తులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు నర్సింలు, నర్సింహారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సినీ హీరో సమన్‌ను కలిసిన కరాటే విద్యార్థులు



హీరో సుమన్‌తో కరాటే విద్యార్థులు, మాస్టర్లు

షాద్‌నగర్: సినీ హీరో సుమన్‌ను బుధవారం షాద్‌నగర్‌కు చెందిన పలువురు కరాటే మాస్టర్లు, విద్యార్థులు కలిశారు. న్యూపర్ కుంగ్‌ఫూ మాస్టర్ అహ్మద్‌ఖాన్, జపాన్ కరాటే మాస్టర్ శివ కృష్ణ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఇటీవల నిర్వహించిన కరాటే పోటీల్లో గెలుపొందించిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా పతకాలు, ధ్రువపత్రాలను అందజేశారు.

విద్యార్థులు సమాజసేవలో పాల్గొనాలి



మొక్కలు నాటుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

మొయినాబాద్: విద్యార్థులు సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అరిస్టాటిల్ పీజీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ అనేది సమాజంపై బాధ్యతను కలిగించే ఉద్యమమన్నారు. నాయకత్వం, క్రమశిక్షణ, సానుభూతిని నేర్పిస్తుందన్నారు. బలమైన దేశాన్ని నిర్మించేందుకు ఇవన్నీ అవసరమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మల్లారెడ్డి, రమేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్‌పై అప్రమత్తంగా ఉండాలి

మండల వైద్యాధికారి అన్నపూర్ణ



మాట్లాడుతున్న అన్నపూర్ణ

మొయినాబాద్‌రూరల్: కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్‌గా వచ్చే వ్యాధులపై ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి అన్నపూర్ణ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీన మండల ఆరోగ్య వైద్య కేంద్రంలో స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ క్యాంప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 17వ తేదీన ప్రారంభమైన వైద్య శిబిరం అక్టోబర్ 2వ తేదీన ముగుస్తుందన్నారు. శుక్రవారం నిర్వహించే శిబిరంలో అన్ని రోగాలకు సంబంధించిన వైద్య పరీక్షలు, స్కానింగ్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజలు ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరమని యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల పరిధిలోని మక్తమాధారం గ్రామానికి చెందిన పెద్దమోని అమృతకు సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.24 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం బాధితురాలికి స్థానిక నాయకులు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, చెన్నయ్య, యాదయ్య, ప్రేమ్‌చారి, క్ష్మయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా దేవీశరన్నవరాత్రోత్సవాలు

- మూడో రోజు కొనసాగిన పూజలు
- పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకొంటున్నారు. బుధవారం మూడోరోజు చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యం, పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మండపాల వద్ద హోమం, కుంకుమార్చన, అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు.



షాద్‌నగర్: కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారు



చేవెళ్ల: రచ్చబండ వద్ద దుర్గామాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, స్థానిక నాయకులు



చేవెళ్ల: మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



చేవెళ్ల: మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు



షాద్‌నగర్: ఆర్టీసీ కాలనీలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి, కమిటీ నిర్వాహకులు



షాబాద్: దుర్గామాతకు పూజలు చేస్తున్న మహిళలు



మొయినాబాద్‌రూరల్: రెడ్డిపల్లిలో..



మొయినాబాద్‌రూరల్: నక్కలపల్లిలో..



షాద్‌నగర్: అన్నదాన కార్యక్రమం



షాద్‌నగర్‌రూరల్: గాయత్రీదేవిగా అమ్మవారు



షాద్‌నగర్‌రూరల్: అమ్మవారి పూజలో పాల్గొన్న నాయకులు

సమాచారం లేకుండా సర్వే చేయొద్దు

పీఏసీఎస్ మాజీ చైర్మన్ మేడిపల్లి యాదయ్య



సర్వేకు వచ్చిన అధికారులతో మాట్లాడుతున్న యాదయ్య

మొయినాబాద్‌రూరల్: రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా భూములను సర్వే చేస్తామని అధికారులు రావడం ఎంతవరకు సమంజసం అని పీఏసీఎస్ మాజీ చైర్మన్ మేడిపల్లి యాదయ్య, గ్రామస్తులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మేడిపల్లిలో సర్వే నంబర్ 58లో మొత్తం భూమి దాదాపు 360 ఎకరాలు ఉంది. ఆ భూమిని ప్రభుత్వపరంగా సర్వే చేసేందుకు అధికారి నర్సింలుతో పాటు పలువురు గ్రామ పంచాయతీ వద్దకు రావడంతో రైతులందరూ కలిసి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే ఎలా చేస్తారని ఆయనను ప్రశ్నించారు. దీంతో అధికారి మండల్ సర్వేయర్ జలజకు ఫోన్ చేసి మాట్లాడగా.. ప్రభుత్వం ద్వారా ఈ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా గ్రామస్తులు కూడా ఆమెతో మాట్లాడి తమకు సమాచారం లేకుండా సర్వే నిర్వహించొద్దన్నారు. దీంతో ఆమె ఆదేశాల మేరకు అధికారులు తిరిగి కార్యాలయానికి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా మేడిపల్లి రైతులు యాదయ్య, బాల్‌రాజు, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్ మాట్లాడుతూ.. మేడిపల్లిలో సర్వే నంబర్ 58లో దాదాపు 360 ఎకరాల భూమి ఉందన్నారు. 1962, 63, 72, 73, 75 సంవత్సరాలలో రైతులకు ఫైనల్ పట్టా గ్రామంలో గల భూమిని నిరుపేద రైతులకు లావణ్ పట్టాగా ఇచ్చారన్నారు. దాదాపు 60 సంవత్సరాల నుంచి ఈ భూమిని వారసత్వంగా తాతల కాలం నాటి నుంచి కొడుకులు, మనవళ్లు బోరుబావులు వేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నామన్నారు. ఈ సర్వే నంబర్‌లో ఉన్న రైతులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా ధరణి పాస్‌బుక్‌లు ఉన్నాయన్నారు. రైతులందరికీ రైతుబంధు, రైతుబీమా వస్తుందన్నారు. ఈ భూములకు పట్టాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయన్నారు. ఎలాంటి సమాచారం లేకుండా 58లో సర్వే చేయడానికి అధికారులు రావడం సరైంది కాదని, ముందస్తుగా సమాచారం ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పండగకు ఊరు వెళ్తున్నారా.. జాగ్రత్త!

సీఐ కాంతారెడ్డి



మాట్లాడుతున్న సీఐ కాంతారెడ్డి

షాబాద్: పండగకు ఊరు వెళ్తున్నారా.. జాగ్రత్తలు పాటించాలని సీఐ కాంతారెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. పండుగకి ఊరు వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో, కాలనీల్లో అవగాహన కలిస్తున్నామన్నారు. ఊరు వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు. ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళం అమర్చుకోవాలని సూచించారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే పోలీసు స్టేషన్‌లో తప్పక సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా 100కు ఫోన్ చేయాలని, మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేసుకోవాలని తెలిపారు. నమ్మకమైన వాచ్ మెన్‌లను మాత్రమే పనిలో పెట్టుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడూ గమనిస్తూ ఉండాలని తెలిపారు. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం లేకుండా చేసుకోవడంతో పాటు న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని, వాటిని గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడే అవకాశముందన్నారు. మెయిన్‌గేట్, మెయిన్ డోర్‌కు తాళం వేసినప్పటికీ అవి కనిపించకుండా కర్టెన్స్‌తో కవర్ చేయాలన్నారు. ఇరుగు, పొరుగు వాళ్లకు మీరు ఇంట్లో లేని సమయంలో ఇంటిని గమనించమని చెప్పడం మంచిదన్నారు. బీరువా, కబోర్డ్స్‌కు సంబంధించిన తాళాలు రహస్య ప్రదేశంలో జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటిస్తే.. తమ ఇంటితో పాటు వస్తువులను భద్రంగా కాపాడుకోవచ్చని తెలిపారు.

జర్నలిస్టులు సమాజానికి మార్గ నిర్దేశకులు

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్: జర్నలిస్టులు సమాజానికి మార్గ నిర్దేశకులని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిలు అన్నారు. ఈ నెల 26వ తేదీన మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులో నిర్వహించనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభల వాల్ పోస్టర్‌ను బుధవారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, దర్శన్, టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు సిలివేరు యాదగిరి, కార్యదర్శి జగన్, జర్నలిస్టులు మణికుమార్, యాదయ్య, కుమార్, దేవరాజ్, ఉపేందర్, కార్తక్, మల్లేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొత్తూరు: మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రమేశ్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు విస్తరణ కారణంగా లైన్ షిఫ్టింగ్ పనులు చేపడుతున్న నేపథ్యంలో 11కేవీ ఐడీఏ తిమ్మాపూర్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామం, తిమ్మాపూర్ ఎక్స్‌రోడ్డు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వివరించారు. ఈ అంతరాయానికి ప్రజలు, వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు.

రేపు ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

కేశంపేట: జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉపాధి హామీ పథకం కింద 01.04.24 నుంచి 31.03.2025 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన పనులపై క్షేత్రస్థాయి తనిఖీ చేశామని, సామాజిక తనిఖీ బృందం వారు పరిశీలించిన అంశాలను ఈ నెల 26న ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖా అధికారులకు అందిస్తామని తెలిపారు. ఈ సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది హాజరుకావాలని ఆయన కోరారు.

రోడ్లపైనే మురుగునీరు!



రోడ్డుపై నిలిచిన మురుగునీటిలో నుంచి ఇబ్బందులు పడుతూ వెళ్తున్న విద్యార్థులు

- దుర్వాసనతో వాహనదారులు, స్థానికులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

మొయినాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు పారుతోంది. దీంతో స్థానికులతో పాటు వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చైతన్య డీమ్డ్ యూనివర్సిటీకి వెళ్లే విద్యార్థుల రాకపోకలు ఇదే రోడ్డుపై కొనసాగుతుండడంతో మురుగునీటిలో నుంచే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోందని, దీంతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు రోడ్లపై నిల్వకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్‌గౌడ్



తరగతులను అడ్డుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మొయినాబాద్: దసరా సెలవుల్లో పాఠశాల నడుపుతున్న మేధా స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారంలో గల మేధా ప్రైవేట్ స్కూల్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న తరగతులను బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలలన్నింటికీ దసరా సెలవులు ఇస్తే మేధా స్కూల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని స్కూళ్లపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్, నాయకులు విఘ్నేశ్, నందీశ్వర్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

పీహెచ్‌సీ వైద్యురాలు దీప్తి



మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొత్తూరు: మహిళలు తమ ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దీప్తి అన్నారు. పీహెచ్‌సీ ఆవరణలో బుధవారం ఆమె ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ శసక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా విభాగాలకు చెందిన శస్త్ర చికిత్స నిపుణులు(సర్జన్స్) పలువురు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహిళలు అనారోగ్యాలకు గురైతే నిర్లక్ష్యం చేయకుండా తప్పకుండా చికిత్సలు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా 35 ఏళ్లు దాటిన వారు క్రమం తప్పకుండా వైద్యుల సలహాల మేరకు వైద్య పరీక్షలు చేయించుకోవడం ముఖ్యమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ విజయలక్ష్మి, సిబ్బంది సరిత, ఉదయ్, ఝాన్సీ, మానస, నగేశ్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్



పోచమ్మ దేవాలయాన్ని పరిశీలిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

మొయినాబాద్‌రూరల్: దేవాలయాల నిర్మాణంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణంనెలకొంటుందని ఎంపీటీసీల ఫోరం మండల తాజా మాజీ అధ్యక్షుడు మోర శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లిలో నిర్మిస్తున్న పోచమ్మ, మైసమ్మ, నాగులమ్మ దేవాలయాలను ఆయన గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల నిర్మాణంలో గ్రామస్తుల సహకారం ఎంతో ఉందన్నారు. గ్రామానికి చెందిన బసగళ్ల కంసమ్మ, సత్తయ్యగౌడ్ పట్టాపొలం రెండు గుంటల భూమిని దేవాలయానికి ఇవ్వడంతో వారిని అభినందించారు. అదే విధంగా నిర్మాణానికి గ్రామానికి చెందిన శేరి సత్యనారాయణ రూ.8 లక్షలు, మోర శ్రీనివాస్ రూ.2.80 లక్షలు, కుండే గండయ్య, కుండే బీరయ్య కుటుంబం రూ.2 లక్షలు, మామిడి శ్రీనివాస్‌రెడ్డి రూ.లక్ష, హేమంత్ లక్ష రూపాయలతో పాటు పలువురు దాతలుగా నిలవడం అభినందనీయమన్నారు. దేవాలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతీ ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వినిత్ కరుణాకర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంచంద్రయ్య, పాండురంగారెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, హరికృష్ణారెడ్డి, భిక్షపతి, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణకు కృషి చేయాలని వినతి



పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న సాధన సమితి సభ్యులు

చేవెళ్ల: హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ అకాడమీ-మన్నెగూడ జాతీయ రహదారి విస్తరణ సాధన సమితి సభ్యులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని కోరారు. బుధవారం నగరంలోని ఆయన నివాసానికి వెళ్లినవారు ఈ రోడ్డు గురించి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా సాధన సమితి కన్వీనర్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ లేకపోవటంతో పశ్చిమ రంగారెడ్డి ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోయిందన్నారు. విద్య, వైద్యం, ఉపాధికి రాజధాని నగరానికి రావాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారన్నారు. ఈ రోడ్డుపై ఎన్నో ప్రమాదాలు జరిగాయని తెలిపారు. నగరానికి చేరువలో ఉన్న కూడా ఈ ప్రాంతం వెనకబడిపోవటానికి కారణం రవాణా మార్గం సరిగా లేకపోవటమేనని గుర్తించాలన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులుగా ప్రభుత్వంతో చర్చించి పనులు త్వరగా పూర్తి చేయించే విధంగా కృషి చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఎమ్మెల్యేలు, అధికారులకు ఆదేశించారన్నారు. దీనిపై ఎన్‌హెచ్ అధికారులలో పలుమార్లు మాట్లాడామన్నారు. తప్పకుండా త్వరలోనే పనులు జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో సాధన సమితి సభ్యులు సీపీరెడ్డి, భీమ్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, లక్ష్మణ్, వెంకటేశ్వర్‌రెడ్డి, యాదయ్య, రాజశేఖర్‌రెడ్డి, జావేద్, ఆనంద్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాములు, కృష్ణ, సుధాకర్ తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible] తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, [illegible] మండలం, [illegible] గ్రామంలోని సర్వే నెం.167/E లోని ఎక.02-00 గుంటల [illegible] భూమి [illegible] ఉత్తరం: [illegible] దక్షిణం: [illegible] సర్వే నెం.167/E లోని ఎక.02-30 గుంటల [illegible] [illegible] ఏడు (7) రోజులలోగా [illegible]

సం/- ప్రవీణ్ కుమార్ జైన్, [illegible]
[illegible] నెం.14-1-18, [illegible] హైదరాబాద్-500006. సెల్: 9851609064

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.

జి. మల్లికార్జున్
9505507564